క్లుప్తంగా

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



గురుకుల పాఠశాల విద్యార్థినులను అభినందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఆళ్లగడ్డ: ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని రోటరీ క్లబ్ గవర్నర్ సతీష్‌బాబు, అసిస్టెంట్ గవర్నర్ తివిక్రమ్ అన్నారు. స్థానిక రోటరీ భవన్‌లో గురువారం బాగ్‌సింగ్ సహకారంతో పాల్ హరీష్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం బాలయోగి గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన నిహారిక (947), శ్యామల (932), ధనలక్ష్మి (452)లను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకు మించిన ఐశ్వర్యం లేదన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ హరీష్‌బాబు, టీఎస్ సత్యం, శంకర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

వారు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కాదు

దొర్నిపాడు: చాకరాజువేముల గ్రామంలో బుధవారం టీడీపీలో చేరిన వారంతా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కాదని దొర్నిపాడు సహకార సంఘం చైర్మన్ భూమా చెంచిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వారంతా టీడీపీ సానుభూతి పరులేనని కేవలం ప్రతాప్ రెడ్డి మాత్రమే పార్టీ మారారని పేర్కొన్నారు. అలాగే మహమ్మద్‌బాషా కూడా ఏడాది నుంచి టీడీపీలోనే ఉంటున్నారన్నారు. ఉనికిని చాటుకునేందుకు 50 కుటుంబాలు టీడీపీలో చేరారని ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ భూమా శ్రీనివాస రెడ్డి, కాకర్ల మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరం జాగరణ దీక్షను విజయవంతం చేయండి

నంద్యాల(అర్బన్): చట్టబద్ధ నీటి హక్కుల కోసం మే 31న నిర్వహించే సిద్ధేశ్వరం అలుగు ప్రజా జాగరణ దీక్షను మే 31న చేపట్టనున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైఎస్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 7వ వార్షికోత్సవం సందర్భంగా అదే రోజు సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు నిర్వహించే జాగరణ దీక్షకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఏర్వ రామ చంద్రారెడ్డి, వెంకటేశ్వరనాయుడు, కొమ్మాశ్రీహరి, భాస్కరరెడ్డి, దశరథరామిరెడ్డి, సొదాఘర్ కాశీంమియా, సుధాకర్‌రావు, రాఘవేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


నీట్ పీజీ ర్యాంకర్‌కు సన్మానం



సుష్మను సన్మానిస్తున్న దూదేకుల సంఘం నాయకులు

నంద్యాల(వ్యవసాయం): ఇటీవల విడుదలైన నీట్ పీజీ ఫలితాల్లో మహానంది మండలం అల్లీనగరం గ్రామానికి చెందిన మాబుహుసేన్ కుమార్తె సుష్మ 1368 ర్యాంకు సాధించడంతో నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు వాసవీ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్‌ల ఆధ్వర్యంలో సుష్మ, ఆమె తండ్రి మాబుహుసేన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు డాక్టర్ బాబన్, దస్తగిరి, హుసేనప్ప, సోమశేఖర్, డాక్టర్ వినయ్, అల్తాఫ్, కాశీం, దస్తగిరిలు పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి



భగీరథ మహర్షికి నివాళులు అర్పిస్తున్న సగర సంఘం నాయకులు

ఆళ్లగడ్డ: పట్టణంలోని రామాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆళ్లగడ్డ భగీరథ సగర సంఘం కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవఅధ్యక్షుడు కొండయ్య, సలహాదారులు శివశంకరయ్య, సభ్యులు వెంకటసుబ్బయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

ఆళ్లగడ్డ: కార్మిక దినోత్సవమైన మేడేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు సుంకన్న అన్నారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో గురువారం ఏఐటీయూసీ, అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు భాస్కర్, చంద్రకళ, సుందర, తిరుపాలమ్మ పాల్గొన్నారు.

'మోడల్'గా నిలిచారు!

- ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్స్ విద్యార్థులు
- ఉమ్మడి జిల్లాలో సెకండియర్ ఫలితాల్లో గోస్పాడు రెండో స్థానం
- ఉయ్యాలవాడ పాఠశాలలో 70 శాతం ఉత్తీర్ణత



గోస్పాడు మోడల్ స్కూల్





సుమయ, సుజాత, హేమలత



హారిక

గోస్పాడు: ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉమ్మడి జిల్లాలో 35 ఏపీ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. మొదటి సంవత్సరంలో పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక (77.78) శాతం, ద్వితీయ సంవత్సరంలో గోస్పాడు మోడల్ స్కూల్‌కి చెందిన వారు అత్యధిక (94) శాతం ఉత్తీర్ణత సాధించారు. గోస్పాడు మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 65 మంది ఉత్తీర్ణత సాధించి 72 శాతం పాసయ్యారు. రెండవ సంవత్సరంతో 78 మంది హాజరై 73 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం సాధించారు. వీరిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో సుమయ ఎంపీసీ గ్రూపులో 470కి 447 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. అలాగే బైపీసీలో సుజాత 440కి 422 మార్కులు, ఎంఈసీ గ్రూపులో సురేఖ 500కు 371, సీఈసీ గ్రూపులో నసీరా 500కు 368 మార్కులు సాధించి ఆయా గ్రూపుల్లో టాపర్‌గా నిలిచారు. అలాగే రెండవ సంవత్సరంలో బైపీసీ గ్రూపులో హేమలత 1000కి 934 సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ఎంపీసీ గ్రూపులో హారిక 1000కి 922 మార్కులు, సీఈసీలో ఆకాంక్ష 1000కి 872, ఎంఈసీలో సునంద 1000కి 896 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. గ్రూపులన్నింటిలోనూ అత్యధిక మార్కులు సాధించిన వారు బాలికలే ఉన్నారు.

- గోస్పాడు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 53 మంది హాజరై 26 మంది పాసయ్యారు. రెండవ సంవత్సరంలో 66 మందిలో 47 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరంలో బైపీసీలో తేజ 904 మార్కులు, మొదటి సంవత్సరంలో అమీదాబీ సీఈసీలో 408 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఫలితాల వివరాలను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు ఖాజాహుసేన్, సునీత వెల్లడించారు.

సెకండియర్‌లో 70 శాతం పాస్

ఉయ్యాలవాడ: ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో స్థానిక మోడల్ స్కూల్‌లో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నూర్జహాన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్‌లో 43 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 30 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీసీలో సుస్మిత 896 మార్కులు, బైపీసీలో నూర్జహాన్ 843 మార్కులు, సీఈసీలో వైష్ణవి 790 మార్కులు సాధించారన్నారు. అలాగే మొదటి సంవత్సరం 27 మంది విద్యార్థులు హాజరుకాగా కేవలం ఆరుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అలాగే కస్తూర్బా బాలికల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం 29కి 16 మంది, మొదటి సంవత్సరం 27 మందికి గాను 13 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌ఓ అంజనమ్మ తెలిపారు.

కోటకందుకూరు పాఠశాలలో 62 శాతం..




సజీవమణి, శశిదేవి

ఆళ్లగడ్డ: మండలంలోని కోటకందుకూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. ఇంటర్ ద్వితీయ సంత్సరంలో 37 మంది విద్యార్థులకు గాను 23 మంది ఉత్తీర్ణులు కాగా 62 శాతం వచ్చినట్లు చెప్పారు. వీరిలో సీనియర్ బైపీసీలో సజీవమణి 916 మార్కులు, శశిదేవి 912 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలబాలికలు ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ రామసుబ్బన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీలో త్రివేణి 958, ప్రత్యూష 954, హెచ్ఈసీలో షాలిని 907 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ గురుదేవి 439, హెచ్ఈసీలో రేష్మ 455, నరసింహ 451 మార్కులు సాధించినట్లు చెప్పారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలోని 41 కళాశాలల్లో 66 శాతం ఫలితాలు సాధించి మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్యాపకులను, ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా చదువుకోని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందన





డి.నాగేశ్వరీబాయి, బి.శిల్ప, సి.ప్రవీణ్

రుద్రవరం: ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో ప్రతిభ చాటిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ సీఈసీ తరగతుల్లో మొత్తం 81 మంది విద్యార్థులు విద్యనభ్యసించి పరీక్షలు రాశారన్నారు. వీరిలో రెండవ సంవత్సరానికి సంబంధించి పాఠశాలలో అత్యధికంగా బైపీసీ గ్రూపులో డి.నాగేశ్వరీబాయి 935, ఎంపీసీలో బి.శిల్ప 934, సీఈసీలో సి.ప్రవీణ్ 927 మార్కులు సాధించారన్నారు.

34.14 శాతం ఉత్తీర్ణత

శిరివెళ్ల: ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో యర్రగుంట్ల జీటీఆర్ ప్రభుత్వ కళాశాల 34.14 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. కళాశాలలో మొత్తం 82 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 28 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీపీలో చంద్రకళ 847 మార్కులు, బైపీసీలో శుభదీప్తి 843 మార్కులు, ప్రథమ సంవత్సరంలో 32.72 శాతం ఉత్తీర్ణత సాధించగా, 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణులయ్యారు. సీఈసీలో వెంకట రమణ 448 మార్కులు సాధించారన్నారు.

సత్తా చాటారు



హారికా లీలాంజలి

నంద్యాల(సిటీ): పీఎస్‌సీ, కేవీఎస్‌సీ నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులు 56 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ప్రిన్సిపాల్ చక్రధర్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరంలో 37 శాతం సాధించారన్నారు. కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపుకు చెందిన హారికా లీలాంజలి 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. వృత్తి విద్యలో నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 69.57 శాతం సాధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ చంద్రశేఖరప్ప తెలిపారు. అదేవిధంగా కళాశాలలో ద్వితీయ సంవత్సరం నుంచి 179 మంది పరీక్షలు రాయగా 95 మంది పాస్ కాగా 53 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

రావూస్ విద్యార్థుల టాప్

నంద్యాల పట్టణంలోని రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్ సుంకయ్య, చైర్మన్ అప్పారావు అభినందించారు. ఎంపీసీ గ్రూప్‌లో షేక్ తహసీన్ 988 మార్కులు, షేక్ మదీనా 988 మార్కులతో నంద్యాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ 980కి పైగా మార్కులను 12 మంది, 900 మార్కులకు పైగా 195 మంది విద్యార్థులు సాధించడం హర్షనీయమన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో 470 మార్కులకు సౌజన్య 462, జగదీశ్వరరెడ్డి 461, అదేవిధంగా 460కిపైగా మార్కులు నలుగురు విద్యార్థులు సాధించారన్నారు.



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో రావూస్ కళాశాల చైర్మన్ అప్పారావు

నారాయణ విద్యార్థుల విజయకేతనం..

నంద్యాల నారాయణ జూనియర్ కళాశాలకు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో కాల్వ సుబ్బమేఘన 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ద్వితీయ స్థానంలో 464 మార్కులతో లక్ష్మీసాయిగాయత్రి, కాల్వ అనూష, ఆముదాల సాయి నేహలు ఉమ్మడి జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్లు నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఆయన అభినందించారు. నంద్యాల నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు అధిక మార్కులు సాధించారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదివిన వై. అమృతవల్లి 987, బిందువర్షిత 987, వెంకటసాయిరేణు 987లు ద్వితీయ స్థానంలో నిలవగా పూజిత 985, బైపీసీలో ఎస్ సుప్రజ 979, నాగభరత్ 978లు అధిక మార్కులు సాధించారన్నారు.



ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి



విద్యార్థులతో భువన విజయం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య

భువన విజయం విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాలలో భువనవిజయం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, డైరెక్టర్ కౌసర్, హుస్సేన్‌లు అన్నారు. గురువారం స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూపులో బి.లావణ్య 931, డీ.సుమలత 929 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ గ్రూపులో యూనుస్‌బాషా 440 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు.

మే 1 నుంచి ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ రవికృష్ణ

నంద్యాల(వ్యవసాయం): కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం మే 1 నుంచి ప్రారంభమవుతుందని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ గురువారం తెలిపారు. శిబిరంలో శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, సంగీతం, లలిత సంగీతం, గిటార్, కీబోర్డు, మిమిక్రీ, చిత్రలేఖనం, హస్తకళలు, పెయింటింగ్, పద్యపఠనం, సంస్కృత శ్లోకాలు, కవితాగానం, కరాటే, తైక్వాండో, వెంట్రులాక్విజం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22మంది కోచ్‌లతో శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మే 31న ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు. కేవీఎస్‌ఎం మున్సిపల్ టౌన్ స్కూల్‌లో ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు శిక్షణ ఉంటుందని, చిన్నారులు మే 1వ తేదీ ఉదయాన్నే నేరుగా వచ్చి తమ పేర్లు నమోదు చేసుకొని శిబిరంలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. విలేకరుల సమావేశంలో కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్‌లు కల్యాణి, లలితాసరస్వతి, సుభాషిని, రజాక్, వెంకటేష్‌బాబు, సుదర్శనం, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ లబ్ధి



సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి

నంద్యాల: రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 42వ వార్డు కౌన్సిలర్ సోపాల పిల్లి శిరీష ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పారవి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తున్నారు. అలాగే ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం అందించిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడీపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతంకు పైగా నెరవేర్చి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. గ్రామ, వార్డుల ముంగిటకు పాలన తీసుకొని వచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతి వర్గానికి పథకాలు ప్రవేశపెట్టి రాజకీయాలకు అతీతంగా వాటిని అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, వార్డు ఇన్‌చార్జి పిల్లి కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు కృష్ణమోహన్, కలాం, కో ఆప్షన్ మెంబర్ పడకండ్ల సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పున్నాశేషయ్య, అనిల్‌అమృతరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం

నంద్యాల(సిటీ): పట్టణాభివృద్ధే లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 35వ వార్డు ప్రియాంకనగర్‌లో రూ.24 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డిలతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సీసీ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిని చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ బాసిద్, వైఎస్సార్‌సీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

దేశాన్ని పాలించే అర్హత బీజేపీకి లేదు



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నంద్యాల(అర్బన్): దేశంలో విధ్వంసకర, మతోన్మాద పాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి దేశాన్ని పాలించే అర్హత లేదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. స్థానిక పద్మావతినగర్‌లో సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సీపీఎం కార్యదర్శి నరసింహుల అధ్యక్షతన సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరి ముగింపు సభను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు బీజేపీ పాలనను తిప్పి కొట్టాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేశ వ్యాప్తంగా ప్రజలకు పిలుపునిచ్చామన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు విశ్రమించవద్దన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, బాబాఫకృద్దీన్, సోమన్న, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ధనుంజయుడు, నాగరాముడు, ప్రజా నాట్య మండలి శివన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

- ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పా రవి



ఎలక్ట్రికల్ ఫీడర్లను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా

నంద్యాల(సిటీ): పట్టణంలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణ వాసులకు మంచినీటిని అందించేందుకు అమృత్ పథకంలో భాగంగా పంప్‌హౌస్ నుంచి నిరంతరం నీటిని సరఫరా చేసేందుకు రూ. 1.05 కోట్లతో డెడికేటెడ్ ఎలక్ట్రిక్ ఫీడర్‌ను గురువారం ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అమృత్ (అటల్ మిషన్ రిజువనేషన్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకానికి అనుసంధానంగా ప్రజలకు తాగు నీటి కష్టాలను పరిష్కరించేందుకు డెడికేటెడ్ ఫీడర్లు ఏర్పాటు చేసి సమ్మర్ స్టోరేజ్ నుంచి పంప్ హౌస్‌కు పంపిణీ చేయవచ్చునన్నారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ పట్టణంలో తాగు నీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చోట మున్సిపల్ అధికారుల సమన్వయంతో ట్యాంకర్లతో నీరు ఇస్తున్నామన్నారు. అంతే కాకుండా నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. నీటి సరఫరా కోసం రూ.65 లక్షలతో డెడికేటెడ్ విద్యుత్ ఫీడర్‌లు, రూ.45 లక్షలతో పంప్‌హౌస్‌లను నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు తాగునీటి కష్టాలను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎటువంటి చర్యలు తీసుకోక పోగా ప్రజలను విస్మరించి కేవలం ఓట్ల కోసం మాత్రమే వారి గడపలు తొక్కాయన్నారు. ప్రజల కోసం కేవలం వైఎస్సార్‌సీపీ నిత్యం శ్రమిస్తూ వారి సంక్షేమం కోసం అభివృద్ధి దిశగా పట్టణాన్ని తీసుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షేక్‌మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావలి, జిల్లా కల్చర్ వింగ్ అధ్యక్షులు టీవీ రమణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అవార్డు ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

నంద్యాల(సిటీ): సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సీవీరామన్ యంగ్ జీనియస్ సైన్స్ ఒలంపియాడ్‌లో పి.సరయు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్‌తో పాటు నగదు పారితోషకాన్ని అందుకున్నారు. గురువారం స్థానిక ఎన్‌జీఓ కాలనీలో ఉన్న గురురాజ పాఠశాలలో అవార్డు ఫెస్ట్ 2023 వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జీ.రవికృష్ణ, ఎంఈఓ బ్రహ్మం నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలలో గురురాజ పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. అదేవిధంగా లిటిల్ ఛాంప్స్ మ్యాథ్స్ సైన్స్ ఒలంపియాడ్‌లో గౌరీనాథ్ స్టేట్ సెకండ్ ర్యాంక్, బిందు థర్డ్ ర్యాంకు సాధించారన్నారు. గురురాజా ఇంట్రా స్కూల్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ కాంపిటీషన్‌లో ఉత్తీర్ణులైన 37 మంది విద్యార్థులకు ప్రసంశాపత్రాలను అందించారు. కార్యక్రమంలో రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నంద్యాల(రూరల్): స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల మీట్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ గురువారం తెలిపారు. మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

టిడ్కో గృహాలకు విద్యుత్ కనెక్షన్లు

నంద్యాల(సిటీ): నంద్యాల పట్టణ పరిధిలోని టిడ్కో గృహాల లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్లను గురువారం అందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ ఏడీ ఆంథోని రాజు లబ్ధిదారులకు మీటర్లను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ పేదలందరికీ గృహాలను అందించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ధ్యేయమన్నారు. అర్హులైన 1024 మంది లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్లను అందించామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి నేరుగా ఇంటి వద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆధునిక హంగులతో నిర్మించిన టిడ్కో గృహాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాల్మీకి మండల కన్వీనర్ల నియామకం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): గ్రామ స్థాయిలో వాల్మీకులను సమైక్య పరిచేందుకే మండలాల్లో కన్వీనర్ల నియామకం చేపట్టినట్లు వీఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులికొండన్న తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం కన్వీనర్ల నియామకానికి సంబంధించిన పోస్టర్‌ను వీఆర్‌పీఎస్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా పులికొండన్న మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించడంపై కన్వీనర్లు వాల్మీకులకు అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని 31 మండలాలకు సంబంధించి ఒక్కో మండలానికి 10 మంది చొప్పున 310 మంది కన్వీనర్లను నియమించామన్నారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్, జయరాముడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాల జోలికెళ్లొద్దు

ఉయ్యాలవాడ: ఆరోగ్యంగా ఉండాలంటే చెడు వ్యసనాల జోలికెళ్లొద్దని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. మద్యపానం, ధూమపానం, డ్రగ్స్, గుట్కా, బంగాకు, తదితర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకటశకుంతల అన్నారు. ఒక్క సారి మత్తుకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని పేర్కొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

రుద్రవరం: మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ మధుసూదనరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డీజీ సర్వే ఐదు రోజుల్లో పూర్తి చేయాలని, అలాగే కుడా కింద ఎంపిక అయిన గ్రామాల్లో గృహాలు మంజూరైన పొదుపు మహిళలకు బ్యాంకుల నుంచి రూ.35 వేల రుణం మంజూరు చేయించడం, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

ఆలయ భూముల వేలం

దొర్నిపాడు: చాకరాజువేములలంలోని శ్రీ గౌరీభోగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయాలకు చెందిన 90.14 ఎకరాల మాన్యమం భూములకు గురువారం వేలం పాట నిర్వహించారు. రూ. 4.73 లక్షల ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఈఓ చంద్రుడు మాట్లాడుతూ 2022-2023 గాను 15.15 లక్షలకు వేలం జరగా ఈ ఏడాది రూ.19.88 లక్షలకు వేలం పాట పాడి పొలాలను కౌలుకు పొందారన్నారు. ధర్మకర్తమండలి చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు కాకర్ల మోహన్‌నాయుడు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.